GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 279 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 29-05-2024 | పేజీలు : 3

## సురవరం ప్రతాపరెడ్డి పుస్తక ఆవిష్కరణ

### పాల్గొన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పాలమూరు సాహితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వైతాళికుడు, బహుముఖ ప్రజ్ఞశాలి సురవరం ప్రతాపరెడ్డి పుస్తక ఆవిష్కరణలో ముఖ్య అతిధిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లెల చిన్నారెడ్డి .చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి తొలి శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. తొలి మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా కావాల్సింది కాలేకపోయారు.రెడ్డి హాస్టల్ కు ఎన్నో నిర్వహణ భాద్యతలు నిర్వహించారు.10 సంవత్సరాలు సెక్రటరి గా పని చేశారు.తెలుగు యూనివర్సిటీ కి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలని పాలమూరు సాహితి ఆధ్వర్యంలో నాకు తీర్మానం చేసి ఇపుడు ఇచ్చారు. దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జరిగే విధంగా ప్రయత్నం చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, సభాధ్యక్షులు మనోహర్ రెడ్డి, పుస్తక సంపాదకులు గంట జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ యువనాయకులు మిథున్ రెడ్డి, ఏనుగు నరసింహ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, గడ్డం వినోద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాచరికపు పోకడలు ఉండకూడదన్నవిధానం

- కొత్త చిహ్నాన్ని రూపొందిస్తున్నాం
- జ్యూడీషియల్ విచారణ మూడు బ్యారేజీలకే
- ఫోన్ ట్యాపింగ్‌పై సమీక్ష జరపలేదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా, మే 28,ఢిల్లీ :** ఎన్నికల సమయంలో పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అంత హింస జరిగిన తెలంగాణలో ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు.. రాజకీయ ప్రత్యర్థులు సైతం విమర్శించడానికి వీలు లేకుండా పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పూర్తి చేశాం.. అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో వేడుకలు జరిగాయని.. ఎక్కడ హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు చూసుకున్నాం అంటూ పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర చిహ్నంలో రాచరికపు పోకడలు ఉండకూడదన్నదే తమ విధానమన్నారు. తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు గుర్తొస్తాయ్.. అందుకే రాష్ట్ర కొత్త చిహ్నాన్ని రూపొందిస్తున్నామన్నారు. కొత్త చిహ్నం పనిని ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌కు, కళాకారులకు అప్పగించామన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతానికి స్వరకల్పన చేసే పనిని అందెశ్రీకి అప్పగించామని.. ఎవరితో సంగీతం చేయించుకుంటారో తమకు సంబంధం లేదన్నారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీకి ఆహ్వానం అందిస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాళేశ్వరంపై సాంకేతిక నిపుణుల సూచనల మేరకు ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జ్యూడీషియల్ విచారణ మూడు బ్యారేజీలకే పరిమితమని.. కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్లపై న్యాయ విచారణ జరుగుతోందన్నారు. నివేదిక తర్వాత తదుపరి నిర్ణయం ఉంటుందన్నారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీఎం ఏమన్నారంటే..

ఈ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కూడా రేవంత్ మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ వ్యవహారంలో తన ప్రమేయం లేదన్నారు. కొన్ని వస్తువులు పోయాయన్న ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని.. తన పరిపాలన పూర్తి పారదర్శకమంటూ సీఎం రేవంత్ వివరించారు. అధికారం మారాక జరిగిన బదిలీల్లో కొన్ని వస్తువులు మాయమయ్యాయని.. బాధ్యులు ఎవరో తేల్చే క్రమంలో ట్యాపింగ్ అంశం బయటకు వచ్చిందన్నారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ జరపదని.. తీవ్రవాదులు, జాతి వ్యతిరేక శక్తుల ఫోన్లు ట్యాప్ చేయవచ్చు.. అంటూ రేవంత్‌రెడ్డి అన్నారు.రాష్ట్రంలో విద్యుత్ సమస్యల్లేవు, కరెంట్ కోతలు లేవని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరిగినా లోటు లేకుండా సప్లై చేస్తున్నామని రేవంత్ పేర్కొన్నారు. అనుకోని అవాంతరాలతో ఎక్కడైనా తాత్కాలికంగా సరఫరా నిలిస్తే, దాన్ని రిపేర్ చేసే వరకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ సగటు వినియోగం 100 నుంచి 140కి పెరిగిందన్నారు.

### ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎలా వెలుగులోకి

ఫోన్ ట్యాపింగ్ కలకలంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు మీడియాతో మాట్లాడుతూ%ా% ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎలా వెలుగులోకి వచ్చిందో చెప్పారు. దానిపై ఇప్పటి వరకు సీఎంగా తాను సమీక్ష జరపలేదని అన్నారు. అధికారులు వారి పని వారు చేసుకుంటూ పోతున్నారని అన్నారు.అధికార మార్పిడి జరిగిన తర్వాత చోటు చేసుకున్న అధికారుల బదిలీల్లో ఎస్ఐబీ కార్యాలయంలో కొన్ని వస్తువులు మిస్ అయినట్లు బయటపడిందని తెలిపారు. వాటికి సంబంధించిన విషయంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఎవరెవరు బాధ్యులో తేల్చే క్రమంలోనే ట్యాపింగ్ వ్యవహారం బయటికి వచ్చిందని అన్నారు.ఆ తర్వాత కేసులో టెలిగ్రాఫ్ చట్టం సెక్షన్లు జోడించి దర్యాప్తు కొనసాగిస్తున్నారని వివరించారు. అదృశ్యమైన హార్డ్ డిస్క్‌లు, ధ్వంసమైన డేటా బ్యాకప్ ఎక్కడ ఉందో విచారణ అధికారులే తేల్చాలని అన్నారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ జరపడం లేదని, అటువంటి పనులు తాను చేయనని స్పష్టం చేశారు. అయితే, తీవ్రవాదులు, జాతి వ్యతిరేక శక్తుల విషయంలో ఫోన్ ట్యాపింగ్ జరగొచ్చని అన్నారు.వారి పనిలో జోక్యం చేసుకుంటే ఏం జరుగుతుందో తెలుసని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పుడు దర్యాప్తు చేస్తున్న అధికారులు ఇలాంటి విషయాల్లో ఎవరిమాటా వినే వారు కాదని అన్నారు.



అన్నింటికీ సీబీఐ విచారణ కోరే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులు ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు. ఫోన్

### రవాణ శాఖ ఆఫీసుల్లో....

# ఏసీబీ ఆకస్మిక సోదాలు

### -12 ఏళ్ల తర్వాత తొలిసారి..




**టి మీడియా,మే 28,హైదరాబాద్:**తెలంగాణ వ్యాప్తంగా రవాణ శాఖ ఆఫీసుల్లో ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. పలు జిల్లాల్లోని ఆయా ఆఫీసులపై ఆకస్మికంగా అధికారులు దాడులు చేస్తున్నారు. హైదరాబాద్ తో పాటు రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ సోదాలు జరుగుతున్నాయి.రవాణ శాఖ ఆఫీసులపై దాదాపు పన్నెండు ఏళ్ల తర్వాత ఏసీబీ ఇటువంటి దాడులు చేస్తోంది. రంగారెడ్డి మణికొండ ఆఫీసులో 25 మంది అధికారులతో సోదాలు జరుగుతున్నాయి. డీఎస్పీ శ్రీధర్ సమక్షంలో బండ్లగూడ కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. అలాగే, హైదరాబాద్ లోని మలక్‌పేట్ ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు సోదాలు చేస్తున్నారు.అధికారులు పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు, మహబూబ్‌నగర్ జిల్లాలోని రవాణా శాఖ ఆఫీసులోనూ సోదాలు జరుగుతున్నాయి. ముగ్గురిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఫైల్స్‌తో పాటు డబ్బులు కూడా గుర్తించింది ఏసీబీ.ఏకకాలంలో రవాణా శాఖపై ఏసీబీ మెరుపు దాడులు చేస్తుండడంతో అక్రమాలకు పాల్పడే ఉద్యోగుల్లో భయం నెలకొంది. రికార్డులను పరిశీలించి అందులోని లోపాలను ఏసీబీ అధికారులు గుర్తిస్తున్నారు. మారువేషాల్లోవెళ్లి తనిఖీలు మారు వేషాల్లో వెళ్లి తనిఖీలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు.. లారీ డ్రైవర్లుగా వేషం మార్చుకుని చెక్‌పోస్ట్‌ల దగ్గర తనిఖీలు చేశారు ఏసీబీ అధికారులు. అశ్వరావుపేట చెక్ పోస్ట్ దగ్గర ఏసీబీ అధికారుల సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రధానంగా లారీ డ్రైవర్ల వేషంలో వెళ్లిన ఏసీబీ అధికారులను లంచం డిమాండ్ చేశారు ఆర్టీఏ చెక్?పోస్ట్ సిబ్బంది.. ఒక్కో వాహనం నుంచి అనధికారికంగా వందల రూపాయలు వసూలు చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీఏ ఆఫీసుల్లో తనిఖీలు చేపడుతున్నారు. ఆర్డీఏ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నట్లు ఆరోపక ఏసీబీ దాడులు నిర్వహిస్తోంది. చెకోపోస్టుల వద్ద వాహనాల రాకపోకలు, లావా ఏసీబీ విచారిస్తోంది. నకిలీ ఇన్స్యూరెన్సులు, ప్రైవేటు వ్యక్తుల వసూళ్లపై ఫిరా అందుతున్న క్రమంలో ఏసీబీ డీఎస్పీ బృందం ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తున్నారు. మహబూబాబాద్లోని రవాణా శాఖ కార్యాలయంలో ఆరుగురు ఏజెంట్లు, రవాణా శాఖ అధికారి గౌస్ పాషా, డ్రైవర్ సుబ్బారావును అదుపులోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. ఏజెంట్ల వద్ద 45,100 నగదు, డ్రైవర్ వద్ద 16,500 నగదు, నూ లైసెన్సు, రెనివల్స్, ఫిట్నెస్కు సంబంధించిన పత్రాలను స్వాధీ చేసుకున్నారు.

# రైతులకు నకిలీ విత్తనాల బెడద

- పోలీసులు వార్నింగ్ ఇస్తున్నా
- ధనార్జనే ధ్యేయంగా కొందరు దందా



**టీ మీడియా, మే 28, హైదరాబాద్:** విత్తు నాటే సమయం దగ్గర పడుతోంది. బలమైన విత్తనాలు నాటితేనే పంట దిగుబడి బాగా వస్తుంది. కానీ.. పుడమిని నమ్ముకొని సేద్యం చేసే అన్నదాతలను ప్రతి ఏడాది నకిలీ విత్తనాలు ఇబ్బందులు పెడుతూనే ఉన్నాయి. ప్రతీ వానాకాలంలో నాసిరకం, నకిలీ విత్తనాల బెడద రైతులకు పెను సవాల్‌గా మారింది. ఫర్టిలైజర్ వ్యాపారుల మాయజాలంతో రైతులు మోసపోతున్నారు. ధనార్జనే ధ్యేయంగా కొందరు ఈ దందాను సాగిస్తుంటే%ా% అసలు ఏదో, నకిలీ ఏదో గుర్తించలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వానాకాలం సీజన్‌కు ముందే గ్రామాల్లో తిష్ఠ వేసి రైతులను నట్టేట ముంచుతున్నారు. అమాయక రైతులే టార్గెట్‌గా ఈ ముఠాలు చెలరేగిపోతున్నాయి. అనుమతి లేని విత్తనాలు అన్నదాతలకు అంటగడుతూ అందినకాడికి దండుకుంటున్నాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది సైతం అదే రిపీట్ అయింది.నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వార్నింగ్ ఇస్తున్నా%ా% ఎక్కడ కూడా నకిలీగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ కేంద్రంగా నకిలీ ముఠా రెచ్చిపోయింది. హుస్నాబాద్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు నిర్వహించి%ా% 9 క్వింటాళ్ల 72 కిలోల నకిలీ విత్తనాలు సీజ్ చేశారు. వేణు అనే వ్యక్తి సరఫరా చేసినట్టు గుర్తించారు. అంతేకాదు సాకేత్, రేవంత్ రకం విత్తనాలకు భారీ డిమాండ్ ఉండటంతో ధరలు పెంచి రైతులను దోచుకుంటున్నారు. అటు మిర్యాలగూడలో 5లక్షల విలువ చేసే నకిలీ విత్తనాలను సీజ్ చేశారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మరొకరు పరారీలో ఉన్నారు.మరోవైపు సీజన్ ఆరంభంలోనే విత్తనాల కొరత ఏర్పడింది. డిమాండ్‌కి తగ్గట్టు సరఫరా లేకపోవడంతో విత్తనాల కోసం.. రైతులు ఆగ్రో కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. కామారెడ్డి జిల్లాలో 5లక్షల 30 వేల ఎకరాల్లో పంటలు సాగు అవుతుందని అధికారులు అంచనా వేశారు.. రైతుల కోసం 10వేల 300 మెట్రిక్ టన్నుల జిలుగు, 2వేల 366 క్వింటాళ్ల జనుము, 50 వేల 900 క్వింటాళ్ల యూరియా అవసరం అవుతుంది. కానీ, ఇప్పటివరకు ఇందులో సగం కూడా రైతులకు అందలేదు. ఎరువులు, విత్తనాల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. సరిపడా విత్తనాలు అందక నానా పాట్లు పడుతున్నారు.ఈ సీజన్‌లో ప్రారంభంలోనే భారీగా నకిలీ విత్తనాలను వివిధ శాఖల అధికారులు పట్టుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. ఓవైపు అక్రమార్కులపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నా మరోవైపు అనుమతిలేని విక్రయాలు విస్తుగొలుపుతున్నాయి. మరింత అప్రమత్తం కాకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని గత అనుభవాలు హెచ్చరిస్తున్నాయి.

## ప్రజా భవన్‌లో బాంబు పెట్టాం.. మరికాసేపట్లో పేలి పోతుంది.

### -బెదిరింపు కాల్ కలకలం..!



**టి మీడియా,మే 28,హైదరాబాద్:** మహా నగరంలో బాంబు బెదిరింపు కాల్ కలకలం సృష్టించింది. ఏకంగా మాజీ సీఎం కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రగతి భవన్.. ప్రస్తుత ప్రజాభవన్‌లోనే బాంబు పెట్టామని అగంతకులు హెచ్చరించారు. మరికాసేపట్లో పేలి పోతుంది అంటూ పోలీస్ కంట్రోల్ రూమ్ కి అగంతకుడు ఫోన్ కాల్ చేశాడు. ప్రజా భవన్‌కు బాంబు బెదిరింపు కాల్ రావడంతో అప్రమత్తమైన పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు హుటాహుటీన చేరుకుని తనిఖీలు చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడి తెలంగాణ డిప్యూటీ భట్టి విక్రమార్క నివాసం ఉంటున్నారు. బాంబు బెదిరంపుతో సిబ్బంది అప్రమత్తం అయ్యారు. సిబ్బంది సహా అందరినీ భవన్ నుంచి ఖాళీ చేయించి బాంబ్ స్క్వాడ్ తనిఖీలు జరుపుతోంది. మరోవైపు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఫోన్ చేసిన ఆగంతకుడిని ట్రేస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఎన్టీఆర్ తెలుగు జాతి చిహ్నాం : సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా,మే 28,హైదరాబాద్ :** నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా స్మరించుకుంటున్నారు. చిత్ర పరిశ్రమలో ఆయన పోషించిన పాత్రలను, దేశ, తెలుగు రాజకీయాల్లో ఆయన తీసుకొచ్చిన సమూల మార్పులను గుర్తుచేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎక్స్(ట్విట్టర్)లో పోస్టు పెట్టారు. 'ఎన్టీఆర్.. తెలుగుజాతి చిహ్నం. ఆ మహనీయుడి 101 జయంతి సందర్భంగా ఘన 'నివాళి' అంటూ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. మరోవైపు 'ప్రముఖ చలనచిత్ర నటులు, నటరత్న, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రి డా. నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని వారికి ఘననివాళులు అర్పిస్తున్నాను.' అంటూ కిషన్ రెడ్డి ట్వీట్ చేశారు. కాగా, గతేడాది తారక రామారావు శత జయంతి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు ఎంతో ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే.



## మద్యం వ్యాపారం గురించి కేసీఆర్‌కు ముందే తెలుసు

### - కవిత బెయిల్ పిటిషన్లపై వాదనల సందర్భంగా ఈడీ

**టి మీడియా,మే 28,ఢిల్లీ:** ఢిల్లీ మద్యం విధానం కేసులో మరిన్ని సంచలన విషయాలను ఈడీ బయటపెట్టింది. ఢిల్లీ హైకోర్టులో కవిత బెయిల్ పిటిషన్లపై వాదనల సందర్భంగా ఈడీ కీలక విషయాలు కోర్టు దఅష్టికి తెచ్చింది. ఢిల్లీ మద్యం విధానం, రిటైల్ స్కామ్ గురించి ముందుగానే కవిత.. కేసీఆర్‌కు చెప్పారని పేర్కొంది. ఢిల్లీలోని కేసీఆర్ అధికారిక నివాసంలోనే తన టీమ్ సభ్యులైన బుచ్చిబాబు, అభిషేక్, అరుణ్ పిళ్లైను కవిత.. కేసీఆర్‌కు పరిచయం చేశారని ఈడీ తెలిపింది. ఆమె పరిచయం చేసిన వారి నుంచి కేసీఆర్ వివరాలు తెలుసుకున్నారని, కేసీఆర్‌కు సమీర్ మహేంద్రును బుచ్చిబాబు పరిచయం చేశారని వెల్లడించింది. "కేసీఆర్‌తో భేటీ వివరాలను గోపీ కుమరన్ వాంగ్మూలంలో రికార్డు చేశారు. కవిత రెండేళ్లలో సుమారు 11 మొబైల్ ఫోన్లు వాడారు.. అందులో నాలుగు ఫోన్లలోఉన్న ఆధారాలను ధ్వంసం చేశారు. ఆమెకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారు" అని ఈడీ తెలిపింది. కవిత బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో వాదనలు ముగిశాయి. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వు చేశారు.



మిగతా 3లో

## పిల్లల ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

### -ఏడుగురు శిశువులు మృతి

### - లైసెన్స్ లేకుండానే మూడు ఆసుపత్రుల నిర్వహణ

**టీ మీడియా, మే28,న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో వివేక్ విహార్ ఏరియాలోని బేబీకేర్ న్యూబోర్న్ హాస్పిటల్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదం వల్ల ఏడుగురు శిశువులు మృతి చెందారు. ఈ హృదయ విదారక ఘటన పలువురిని కలచివేసింది.

# కుళ్లిన కూరగాయాలు, కాలం చెల్లిన ఫుడ్

- కల్తీపై తెలంగాణ సర్కార్ సీరియస్ యాక్షన్

**టీ మీడియా, మే 28, హైదరాబాద్:**
కల్తీ వ్యవహారం తెలంగాణను కుదిపేస్తోంది. సర్కార్ సీరియస్ వార్నింగ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా మెరుపు దాడులు కంటిన్యూ అవుతున్నాయి. లో మొదలైన ఫుడ్ సేఫ్టీ అధికారుల సీరియస్ యాక్షన్ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతోంది. ఖమ్మం, మేడ్చల్ జిల్లాలోను ప్రముఖ హోటల్స్, రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు చేశారు ఫుడ్ సేఫ్టీ అధికారులు. కుళ్ళిన కబాబులు, ఎక్స్‌పైరీ మసాల దినుసులు సీజ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులతో హోటల్స్, రెస్టారెంట్ల యాజమానులు హడలిపోతున్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతన్న పేరు మోసిన రెస్టారెంట్లు, హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ అధికారుల మెరుపు దాడులు కొనసాగుతున్నాయి. వారం రోజులుగా హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖ హోటల్స్, రెస్టారెంట్‌లపై రైడ్స్ చేసి వాటి భాగోతం బట్టబయలు చేస్తున్నారు. లొట్టలేసుకొని లాగించే ఫుడ్ ప్రియుల కళ్లు తెరిపిస్తున్నారు. హోటల్స్, రెస్టారెంట్స్‌లో జరుగుతున్న వాస్తవి పరిస్థితిని ప్రజల కళ్లకు కడుతున్నారు. ప్రముఖ రెస్టారెంట్లు, హోటళ్లపై మెరుపు దాడులు చేసి కాలం చెల్లిన ఫుడ్, వస్తువులు, నూనె సీజ్ చేస్తున్నారు. రీసెంట్ గా మేడ్చల్‌లోని తాజా హాలిడే రెస్టారెంట్‌లో తనిఖీలు చేశారు. స్టోర్ రూమ్‌లో ఫుడ్ కలర్స్ గుర్తించారు అధికారులు. అలాగే కుళ్లిపోయిన





కూరగాయలు, నిమ్మకాయలు గుర్తించారు. లేబుల్ లేని టీపొడి, పురుగులు పట్టిన కొర్రలు సీజ్ చేశారు. అంతేకాకుండా వట్టినాగులపల్లి ప్రిజం రెస్టారెంట్, బార్‌లో తనిఖీలు చేశారు అధికారులు. కాలం చెల్లిన ఆహార పదార్థాలు సీజ్ చేశారు. వంటగదిలో దుర్వాసన, మురుగు నీరు పేరుకుపోయినట్లు గుర్తించారు. హైదరాబాద్‌లో స్టార్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ దాడులను తెలంగాణ వ్యాప్తంగా కొనసాగిస్తున్నారు. ఖమ్మంలోని ప్రముఖ హోటల్స్, రెస్టారెంట్‌లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేశారు. రెస్ట్ ఇన్, శ్రీశ్రీ, హవేలీ రెస్టారెంట్‌లో తనిఖీలు కొనసాగించారు. విస్తుపోయే నిజాలు కళ్లకు కట్టారు. నిల్వ ఉంచిన పాచిపోయిన చికెన్, నాసిరకం మసాలాలు సీజ్ చేశారు. రెస్ట్ ఇన్ హోటల్లో వినియోగదారులకు విక్రయించేందుకు నిల్వ ఉంచిన చికెన్ కబాబ్ లను కాల్వలో వేయించారు ఫుడ్ కంట్రోలర్ అధికారులు. ఆహార పదార్థాల శాంపిల్స్ సేకరించిన అధికారులు హోటల్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు.పాడైపోయిన, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలతో వేడివేడిగా వంటకాలు తయార్ చేయడమే కాకుండా.. ఎక్స్‌పైరీ అయిపోయిన ఇంగ్రీడియంట్స్‌తో బిర్యానీ రెడీ చేస్తున్నట్లు అధికారులు రైడ్స్‌లో గుర్తించారు. అంతేకాదు కల్తీ నూనెలు, పాలు, మసాలా దినుసులు, తృణధాన్యాలు, పిండి, వాటర్ బాటిల్స్ సహా దేనిని వదలకుండా ప్రతీదాన్ని కల్తీ చేసి ఫుడ్ తయార్ చేస్తున్నారు. ఇక ఐస్‌క్రీమ్స్, కాఫీ, టొమాటో సాస్, వెజిటెబుల్ ఆయిల్స్, నెయ్యి.. ఇలా ఏ ఆహార పదార్థాన్ని తీసుకున్నా.. అన్నింట్లోనూ అదే దుస్థితి కొనసాగుతోంది. రెస్టారెంట్లు, హోటళ్లు%&#%ఆహార భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో.. ప్రజల ఆరోగ్య భద్రతా ప్రమాణాల దృష్ట్యా ప్రభుత్వం సీరియస్ ఆదేశాలు జారీచేసింది. కల్తీ విషయంలో ఎంత పెద్ద వారున్న ఉపేక్షించేదే లేదంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. దాంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడుల కొరడా ఝుళిపించారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడులతో హోటల్స్, రెస్టారెంట్ల నిర్వాహకుల్లో వణుకుమొదలైంది. ఏక్షణం, ఎటు వైపు నుంచి ఏ అధికారి వచ్చి రైడ్ చేస్తాడో తెలియక టెన్షన్ పడుతున్నారు.



## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

- సంతాపం తెలియజేసిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో డిసిఆర్బి విభాగంలో విధులు నిర్వర్తిస్తూ ఆదివారము రోజున గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కే. ఆనంద్ (హెచ్ సి నెంబర్ 1918 ) కుటుంబానికి మంగళవారం వనపర్తి పట్టణంలో పాత బజార్ పోచమ్మ గుడి దగ్గర ఎస్పీ రక్షిత కె మూర్తి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేసినారు. తన చేతుల మీదుగా అంత్యక్రియ ఖర్చులకు గాను 20,000/- రూపాయల నగదును అందజేశారు. పోలీసు సంక్షేమం విభాగం నుండి ఈ నగదును వారి కుటుంబానికి అందజేసినట్లుగా తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ సతీమణి రత్నమాల ను ఎస్పీ ఓదారుస్తూ తనకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియజేసినారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు.పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా డిఎస్పి శ్రీ జె వెంకటేశ్వరరావు, డీ సీ ఆర్.బి డిఎస్పి శ్రీ కృష్ణ కిషోర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటయ్య, జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

**టీ మీడియా, మే28,హైదరాబాద్:**
చిన్నారులను విక్రయిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠాను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ముఠా నుంచి 16 మంది చిన్నారులను కాపాడారు. కేసు వివరాలను రాచకొండ సీపీ తరుణ్ జోషి మంగళవారం మీడియాకు వెల్లడించారు. "ఈ రాకెట్‌తో సంబంధం ఉన్న ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేశాం. ఇటీవల మేడిపల్లిలో శోభారాణి, సలీం, స్వప్నలను అరెస్టు చేశాం. వారిని అరెస్టు చేసిన సమయంలో ఇద్దరు చిన్నారులను రక్షించాం. సంతానం లేని వారికి పిల్లలను విక్రయిస్తున్నట్టు గుర్తించాం. దిల్లీ, పుణె నుంచి చిన్నారులను తీసుకొచ్చి అమ్ముతున్నట్టు దర్యాప్తులో తేలింది. దిల్లీ, పుణెలో ఉన్నవారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం వెళ్లింది. తల్లిదండ్రుల నుంచి రూ.50వేలకు కొనుగోలు చేసి.. రూ.1.80 లక్షల నుంచి రూ.5.50 లక్షల వరకు చిన్నారులను విక్రయిస్తున్నారు" అని రాచకొండ సీపీ తెలిపారు.



# పెళ్లి రోజు చావుకొచ్చింది

- మండీ బిర్యానీ తిని ఎనిమిది మందికి అస్వస్థత

**టీ మీడియా, మే 28, హైదరాబాద్:**
వండుకోవడానికి టైమ్ లేదనో.. రుచికరమైన ఫుడ్ దొరుకుతుందనో బయట రెస్టారెంట్లు, హోటళ్లలో ఆహారం తిన్నారో.. ఇక అంతే సంగతులు అన్నట్టు తయారైంది పరిస్థితి. పరిశుభ్రతలేని కిచెన్‌లు, కల్తీ పదార్థాలు, నాణ్యత లేని ఆహార పదార్థాలు, కాలం చెల్లిన సరుకులతో తయారీ, ఇదీ ఇప్పుడు హోటల్స్‌లో పరిస్థితి. తాజాగా ఇలాంటి ఘటననే రంగారెడ్డి జిల్లాలో వెలుగు చూసింది. పెళ్లిరోజు కదా అని సరదాగా గడిపేందుకు వెళ్లిన ఓ కుటుంబం ఆసుపత్రి పాలైంది. వెయ్యి రూపాయలు పెట్టి భోజనం చేసి, లక్ష రూపాయల ఆసుపత్రి బిల్లు చెల్లించుకోవల్సి వచ్చింది. ఈ ఘటన హైదరాబాద్ మహా నగరం శివారులో జరిగింది.పెళ్లిరోజు జరుపుకునేందుకు కుటుంబసభ్యులతో కలిసి ఓ వ్యక్తి హోటల్‌కు వెళ్ళాడు.. గరం



గరం బిర్యానీ ఆర్డర్ చేసి తిన్నారు. కొద్ది సేపటికే వాంతులు, విరోచనాలు మొదలయ్యాయి. ఏకంగా కట్నుంబం మొత్తం అవస్థలు పడి ఆసుపత్రిలో చేరారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో చోటు చేసుకుంది.షాద్ నగర్ పరిధిలోని అప్పరెడ్డిగూడా గ్రామానికి చెందిన కావలి నరేందర్ తన పెళ్లిరోజు ఉందని మే నెల 22వ తేదీన బుధవారం రోజు రాత్రి తొమ్మిది గంటల సమయంలో షాద్ నగర్ పట్టణంలోని సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్‌కు వెళ్లాడు. తన కుటుంబ సభ్యులతో కలిసి మండి బిర్యానీ తిన్నారు. ఆ తర్వాత ఇంటికి చేరుకున్న క్రమంలో ఒకరి తర్వాత ఒకరికి వాంతులు విరేచనాలు అయ్యాయి. దీంతో కుటుంబసభ్యులంతా శంషాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు.అయితే అప్పటికే నరేందర్‌కు రక్తపు వాంతులు విరేచనాలు కావడంతో ఐసీయూలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం నరేందర్‌కు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఆయనతోపాటు ఆయన భార్య మంగమ్మ కుటుంబ సభ్యులు దీక్షిత, తన్విక, అనిరూద్, అభిలాష్, జ్యోష్నా, సాయి, శ్రీకర్ మొత్తం ఎనిమిది మందికి అస్వస్థత కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, పెళ్లి రోజు చావుకొచ్చింది. మండీ బిర్యానీ తిని ఎనిమింది మంది అస్వస్థతకు గురైయ్యారు. హోటల్లో బిర్యానీకి అయ్యింది వెయ్యి.. కానీ ఆసుపత్రి బిల్లు మాత్రం లక్ష రూపాయిలైంది. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి హోటల్‌లో పరిశుభ్రత పాటించని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.



## ఘనంగా ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు

- ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళులు అర్పించిన కుటుంబసభ్యులు

**టి మీడియా,మే 28,హైదరాబాద్ :**
టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద వేడుకలు నిర్వ హిస్తున్నారు. తెల్లవారుజామునే ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకున్న జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్‌లు నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ సమాధి వద్దకు వచ్చిన ఇద్దరు సోదరులు పుష్పగుచ్ఛాలు ఉంచి తాతను స్మరించుకున్నారు.ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన కుటుంబసభ్యులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. నగరంలోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయన కుమారులు నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ, టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు తదితరులు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలను కొనియాడారు.

## తెలుగు తెలంగాణ జాతిపితాలు ఎన్టీఆర్ కెసిఆర్

సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో**
: విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు 101జయంతి వేడుకలు నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో సంక్షేమ పథకాలకు నాంధిపలికన నాయకుడు ఎన్.టి.ఆర్ అని వారికి దీటుగా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేసిన నాయకుడు కె.సి.ఆర్ అని అన్నారు.పేద ప్రజలకు ఆసరా పింఛన్లు,2/- రూపాయలకు కిలో బియ్యం,రైతులకు సబ్సిడీ కరెంటు,పేదలకు పక్కా గృహాలు, జనత వస్త్రాలు, మహిళలకు సమాన ఆస్తిహక్కు కలిపించిన మహనీయుడు ఎన్.టి.ఆర్ అని కొనియాడారు.వారి మార్గదర్శనంలో కె.సి.ఆర్ రైతు బంధు, రైతు భీమా, రైతు ఋణ మాఫీ, మహిళలకు కళ్యాణ లక్ష్మి,కె.సి.ఆర్ కిట్టు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కె.సి.ఆర్ ది అని అన్నారు.ఎన్.టి.ఆర్ పథకాలను అని రాజకీయ పార్టీలు ఆచరిస్తున్నాయని, ప్రపంచం కొనియాడదగిన మహానాయకుడు ఎన్.టి.ఆర్ అని అన్నారు.





## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**టీ మీడియా, మే28, మహానంది:**దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మహానందిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి తెదేపా నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని, తెలుగుదేశం పార్టీని స్థాపించి, అధికారంలోకి వచ్చి, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, మహేశ్వర్ రెడ్డి, క్రాంతి కుమార్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డేరా బాబా నిర్ధోషి : హత్య కేసులో హైకోర్టు సంచలన తీర్పు

**టీ మీడియా, మే 28,చంఢగీఢ్ :**
గుర్మీత్ రాం రహీం సింగ్ (డేరా బాబా)కు భారీ ఊరట లభించింది. ఓ మాజీ అధికారి హత్య కేసులో డేరాబాబాను నిర్ధోషిగా హర్యానా కోర్టు మంగళవారం ప్రకటించింది. హర్యానాలోని సిర్సాలో ఉన్న డేరా సచ్చా సౌదా ఆశ్రమం మాజీ అధికారి రంజిత్ సింగ్ జులై 10, 2002న హత్యకు గురయ్యారు. ఈ హత్య కేసులో డేరా బాబాతోపాటు, మరో నలుగురిపై తానేసర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 2003లో ఈ హత్యకేసును విచారణ దర్యాప్తు చేయాలని చండీగఢ్ హైకోర్టు సిబిఐను ఆదేశించింది. విచారణ అనంతరం డేరాబాబాతోపాటు జస్బీర్ సింగ్, సబ్దిల్‌సింగ్, క్రిషన్‌లాల్, అవతార్‌సింగ్‌లకు సిబిఐ ప్రత్యేకకోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ శిక్షను డేరాబాబా హైకోర్టులో సవాల్ చేశారు. ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో రంజిత్‌సింగ్ హత్యకేసులో 21 ఏళ్ల సుదీర్ఘకాలం తర్వాత డేరాబాబా నిర్దోషిగా తేలారు.



# ధరఖాస్తు కు రెండు ఏళ్ళు

**-పరిష్కారం కు ఎన్నేళ్లు**

**- గంధం కృష్ణయ్య గోడు పట్టని అధికారులు**

**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో:** పట్టణం లోని గాంధీనగర్ నివాసి అయిన గంధం కృష్ణయ్య వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు ప్రజావాణి లో కారుణ్యనియామకం కోసం దరఖాస్తు చేసి రెండు ఏళ్ళు అయింది..విచారణ జరిపి చర్యలు తీసుకో వాలని మున్సిపల్ అధికారులు ను అప్పుడే కలెక్టర్ ఆదేశించారు.కార్యలయం చుట్టూ తిప్పు కోవడం మినహా ,కనీసం సమాచారం ఇవ్వడం లేదు అని కృష్ణ య్య టి మీడియా ఎదుట గోడు వెళ్ల బోసు కొన్నడు కృష్ణ య్య తెలిపి న వివరాలు ప్రకారం..




2022ఏప్రి యల్ లో చేసిన దరఖాస్తు జిల్లా కలెక్టర్ కార్యాలయం వారు వనపర్తి పట్టణ మున్సిపాలిటీ వారికి బదిలీ చేయడం అయినది. ఇందులో భాగంగా ఇట్టి దరఖాస్తును వనపర్తి మున్సిపాలిటీ వారు ఎండార్స్ మెంట్ చేసి, ఆఫీసుకు సంబంధించిన విషయం కాబట్టి క్లుప్తంగా విచారణ చేసి నం. పి. వి 2022 / 00228 తేదీ: 22/04/2022 ద్వారా క్లుప్తంగా విచారణ చేసి పూర్తి సమాచారం అందించగలరని. ఎండార్స్ మెంట్ ద్వారా తెలియజేయడమైనది. కా 2 సంవత్సరాలు అవుతున్న పట్టణ మున్సిపాలిటీలో పౌర సమాచార అధికారిగా విధులు నిర్వహిస్తున్న అశోక్ కుమార్ / సాయిరాం ఇరువురు కలిసి అతను అడిగిన సమాచారం ఇవ్వకుండా కొన్ని నెలలుగా అతన్ని మానసిక క్షోభకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్న ఈ అధికారులపై స్థానిక సంస్థల జాయింట్ కలెక్టర్ , చర్యలు తీసుకొని సమాచారం అందే విధంగా న్యాయం చేయవలసిందిగా దరఖాసుదారుడు కోరారు.

కృష్ణయ్య తండ్రి గంధం చంద్రయ్య వనపర్తిమున్సిపాలిటిలో కామాటిగా విధులు నిర్వహిస్తూ మరణించినందున అతని వారసులైన ఇద్దరు కుమారులలో తండ్రికి బదులుగా విధులలోకి తీసుకొనుటకు కారుణ్య నియమాకాల క్రింద అర్హత ఉన్న చిన్న కుమరుడినైన నన్ను విధులలోకి తీసుకోకుండా వివాహితుడైన పెద్ద కుమారుడు గంధం మునిస్వామి తప్పుడు సంతకాలు / అఫిడవిట్లతో ఇచ్చిన ప్రొసిడింగ్స్ సి1/660/2021/1, తేది. 9.4.2021 ద్వారా ఆర్డర్ను రద్దు పరిచి చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయవలసినదిగా మీరు నిర్దేశ్యము ద్వారా అప్పటి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష వనపర్తి వారి కార్యాలయం యందు ప్రజావాణికి దరఖాస్తు చేసుకున్నారు. ఇట్టి విషయము సర్వీసు భద్రతకు సంబంధించిన విషయం కావున క్లుప్తంగా విచారణ చేసిన తమరికి తగు సమాచారం అందివ్వగలరని గంధం కృష్ణయ్య కోరారు.తన దరఖాస్తు ఏమైంది అని సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసిన సమాధానం లేదు.చట్టం అధికారులు కు చుట్ట మా అన్న ప్రశ్న లు వస్తున్న యి.

## స్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించాలి

**టీ మీడియా,మే28, గోదావరిఖని ప్రతినిధి:** గోదావరి నది ఒడ్డున హిందూ స్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించాలని డి హెచ్ పి ఎస్ నాయకులు కందుకూరి రాజారత్నం, మద్దెలదినేష్, ఎర్రాల రాజయ్య ,తోడుపునూరి రమేష్, కుమార్, గంగారపు ప్రసాదులు డిమాండ్ చేశారు. మంగళవారం హిందూ స్మశాన వాటికను సందర్శించారు అనంతరం మధ్యలో దినేష్ రాజారత్నం మాట్లాడుతూ దురదృష్టవశాత్తు ఎవరైనా మృత్యువాత పడితే హిందూ స్మశాన వాటికలో దహన సంస్కారాలు చేయాలంటే వ్యాపారంగా మారిందని ఆర్థికంగా ఇబ్బందులు మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వర్షాలవాటికలో పూర్తిగా సౌకర్యాలు కరువు అయ్యాయని కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేకుండా ఉందని విద్యుత్ దీపాలు వెలిగే పరిస్థితి లేదని అదేవిధంగా విద్యుత్ గ్యాస్ దహన సంస్కారాల యంత్రం దాదాపు 15 ఏళ్లకు క్రిందట నగరపాలక సంస్థ తరపున 30 లక్షల పెట్టి కొనుగోలు చేసి నేడు తుప్పు పట్టి శిథిలావస్థకు చేరుతుందని దాని కొరకు 60 లక్షల రూపాయలు పెట్టి ఒక పెద్ద షెడ్డు నిర్మాణం చేయడం జరిగిందని దాదాపు కోటి రూపాయల ప్రజాధనం వృధాగా అవుతుందని కావున యంత్రాన్ని పనిచేసే విధంగా చూడాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. స్మశాన వాటికలో ఒక ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని స్నానాలకు సింగరేణి మున్సిపల్ ఆధ్వర్యంలో ఒక శాశ్వత రెండు బోర్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా నల్లాలు ఏర్పాటు చేయాలని రోడ్లు మొత్తం ధ్వంసం అయ్యాయని చెత్త చెదారంతో స్మశానం నిండిపోయిందని స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి స్మశానం మొత్తం క్లీన్ చేసి గ్రీనరీగా మార్చాలని అధికారులను కోరారు. పాత పద్ధతిలోనే దాన సంస్కారాలను ఉచితంగా చేయాలని స్మశానాన్ని పార్కు లాగా తీర్చిదిద్దాలని చుట్టూ కాంపౌండ్ వాల్ పూర్తిగా కూలిపోయిందని వాటిని చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు స్మశానం అభివృద్ధి కొరకు సింగరేణి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్టిపిసి సంస్థలు అభివృద్ధి చేయాలని దళిత హక్కుల పోరాట సమితి పక్షాన అధికారులను గౌరవ శాసనసభ్యులను వారు కోరారు స్మశానంపట్ల నిర్లక్ష్య వైఖరి వాయిస్తే స్మశానం ముందు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఆందోళనలు తప్పవని వారు హెచ్చరించారు.



## ప్రజాసమస్యలపై స్పందించని అధికారులు

**- పరిష్కరించడంలో విఫలం**

**-దయానంద్**

**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో :**
దయానంద్ మాట్లాడుతూ వనపర్తి పట్టణ 2023 శాసనసభ ఎన్నికల తరువాత ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను వారి దృష్టికి వచ్చిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లే ప్రయత్నంతో పాటు వినతిపత్రాలను అందిస్తున్నాము.ప్రజా సమస్యలపై మీడియా ప్రకటనల ద్వారా భౌతికంగా వినతిపత్రాలను అందజేసిన రోజులు గడుస్తున్నా అధికారులలో ఎలాంటి చలనం లేదు. 13 వార్డ్ రాం నగర్ కాలనీ లో రేషన్ షాప్ లేక దూరమై మహిళలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. సివిల్ సప్లై అధికారులకు వినతిపత్రం అందజేసిన ఇప్పటి దాకా ఇలాంటి స్పందించని అధికారులు సమస్యపై కనీస సమాచారం అందజేయ్యలేదు. వనపర్తి పట్టణ పార్కులు సుందరికరణ పేరుతో లక్షల రూపాయలు ప్రజాధనంతో ఏర్పాటు చేసిన వేల రూపాయలతో మొక్కలు కొనుగోలు చేసి వాటి రూపు రేఖలు లేకుండా చేసిన ఘనత అధికారులది.దినసరి కూలీల కోసం సంబంధించిన శాశ్వత అడ్డాలను, కనీసం మంచి నీరు, లేబర్ కార్డు మంజూరు కోసం వినతి పత్రం ఇస్తే ఇంత వరకు సమాధానం లేదు. విద్యా వ్యవస్థలో వేసవి సెలవులో మండుటెండలో ప్రవేటు పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థుల అడ్మిషన్ కోసం ఉపాధ్యాయులను మహిళ ఉపాధ్యాయురాలను ఇల్లిళ్లు తిప్పుతున్నారంటే ప్రవేటు విద్యా సంస్థలు మా పరిధిలో రావు అని ఒక జిల్లా ఉన్నత అధికారి సమాధానం. అలాంటప్పుడు ప్రవేటు పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు ఎందుకు ఇచ్చారు.ప్రభుత్వ ప్రశ్న పత్రాలు ఎలా వెళ్తాయి.చాలా సమస్య లో అధికారుల నాయకుల దృష్టికి ఎన్ని రావాలి.ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి ప్రజాసమస్యల పై సత్వర న్యాయం చేయుటకు సహకరించగలరు.అధికారులు సరిగా విధులు నిర్వహిస్తే ప్రజలకు నాయకులతో పని లేదని కోరుతున్నానుఅధికారులు ప్రజా సమస్యల పై వారి పరిధిలో ఎంత సహాయం చెయ్యగలుతారో అంత వరకు ఉన్నతంగా సహకారం అందించ గలరని మీ ఉన్నత విద్యజ్ఞానం ని ప్రజా శ్రేయస్సు వినియోగిస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రజా పాలన అంటున్న ప్రభుత్వం ప్రజా సమస్యలు వాటిని పరిష్కార దిశగా ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టిలో ఉంచుకోవాలని కోరుకుంటున్నాం అన్నారు.



## ప్రజా సేవకుడు శంకర్ మృతి పార్టీకి తీరని లోటు

**టీ మీడియా, మే28, మహానంది:** ప్రజా సేవకుడు శంకర్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బోదెద్దుల శంకర్ (42) నంద్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో లివర్ ఇన్ఫెక్షన్ తో చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందారు. శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి వారి స్వగృహంలో శంకర్ భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళు లు అర్పించారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శంకర్ కుటుంబానికి శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో పాటు, తాను కూడా అండగా ఉంటానని తెలిపారు. ప్రజా సేవకుడు బోదెద్దుల శంకర్ జాతీయ పండుగలు, జాతీయ నేతల జయంతులు, వర్ధంతులు నిర్వహించడం, మహిళ ఉపాధ్యాయ దినోత్సవాలు, పోలీస్ సంస్కరణ వారోత్సవాలు, అభాగ్యులకు, అనాధలకు చేయూతను అందించేవారు.



## తెలంగాణ సాహితీ కిరీటం సురవరం

**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో**
: బహు భాషా కోవిదుడు గోల్కొండ కవుల సంచిక వ్యూహకర్త సురవరం ప్రతాప రెడ్డి 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు .బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు వజ్రాల రమేష్ వనపర్తి జిల్లా కేంద్రంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్ఫూర్తిని రగిలించిన తేజోమూర్తి గోల్కొండ కవుల సంచిక ముద్రించి తెలంగాణ కవుల ఆత్మ గౌరవాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లిన యోధుడు పత్రికా సంపాదకుడు రచయిత కవి పరిశోధకుడు అనువాదకుడు స్వాతంత్ర సమరయోధుడు న్యాయవాది అనువాదకుడు సురవరం ప్రతాపరెడ్డి అన్నారు.



మొదటి పేజీ తరువాయి

# పిల్లల ఆసుపత్రిలో.. అగ్నిప్రమాదం



-ఏడుగురు శిశువులు మృతి
- లైసెన్స్ లేకుండానే మూడు ఆసుపత్రుల నిర్వహణ

**టీ మీడియా, మే28,న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో వివేక్ విహార్ ఏరియాలోని బేబీకేర్ న్యూబోర్న్ హాస్పిటల్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదం వల్ల ఏడుగురు శిశువులు మృతి చెందారు. ఈ హృదయ విదారక ఘటన పలువురిని కలచివేసింది. అయితే ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగినప్పటికీ.. ఈ ఆసుపత్రి యజమాని డాక్టర్ నవీన్ నిబంధనలకు విరుద్ధంగా హాస్పిటల్‌ని నిర్వహించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసుల దర్యాప్తులో తేలింది. ప్రమాదం జరిగిన ఆసుపత్రితో పాటు ఎలాంటి లైసెన్స్ లేకుండానే మూడు ఆసుపత్రుల్ని నడుపుతున్నారు. న్యూబోర్న్ ఆసుపత్రిని కూడా మూసివేయమని అధికారుల నుంచి ఒత్తిడి వచ్చినా.. ఏమాత్రం లెక్కచేయకుండా.. నిబంధనలను ఉల్లంఘించి నవీన్‌కిచ్చి నడిపారని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డిజిహెస్) అధికారిక పత్రాలే తెలియజేశాయి.

శనివారం రాత్రి మంటలు చెలరేగిన బేబీకేర్ ఆసుపత్రిలోని బ్లాక్ బి, బ్లాక్ సిలను డాక్టర్ నవీన్ కిచ్చి అక్రమంగా నడుపుతున్నారని ఓ అధికారి 2018లో కోర్టును ఆశ్రయించారు. దీంతో 2019లో ఈ హాస్పిటల్ లైసెన్స్ రద్దయింది. కానీ నవీన్ ఢిల్లీలో పశ్చిమపురిలో మరో ఆసుపత్రిని నిర్వహిస్తున్నట్లు డిజిహెచ్‌ఎస్ డాక్యుమెంట్‌లో ఉంది. పశ్చిమ పురిలోని ఆసుపత్రికి 2022లో లైసెన్స్ జారీ అయింది. బేబీకేర్ న్యూబోర్న్ ఆసుపత్రిలో జరిగిన ప్రమాదం వల్ల నవీన్‌కిచ్చిపై ఆగ్రహం పెల్లుబికింది. దీంతో పశ్చిమపురిలో ఆసుపత్రిని కూడా అధికారులు మూసివేశారు. అగ్నిప్రమాదం జరిగిన శనివారం రోజు ఆ ఆసుపత్రిలో ఆయుర్వేద వైద్యులైన డాక్టర్ నవీన్ కిచ్చి (42), ఆకాష్ సింగ్ (26)లు విధుల్లోనే ఉన్నారు. వీరిద్దరినీ పోలీసులు విచారించారు. కాగా, స్థానిక కోర్టు వీరిద్దరినీ మూడురోజులపాటు పోలీసు కస్టడీకి అప్పగించింది.

న్యూబోర్న్ ఆసుపత్రికి లైసెన్స్ లేదు. ఈ ఆసుపత్రిలో అనుమతించిన దానికంటే ఎక్కువ ఆక్సిజన్ సిలిండర్‌లు నిల్వ ఉన్నాయి. ఈ ఆసుపత్రిలోని వైద్యులు అర్హత కలిగినవారు కాకపోవడం మరింత విస్తుగొలిపే విషయం. ఈ భవనంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్స్‌కానీ, అగ్నిమాపక పరికరాలు కానీ లేవని పోలీసులు చెప్పారు. ఇక ఈ ప్రమాదం జరిగిన తర్వాత ఢిల్లీ ఆరోగ్య మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. న్యూబోర్న్ ఆసుపత్రి నిబంధనలకు విరుద్ధంగా నడిచిందని ఆయన అంగీకరించారు. మరోమారు ఇలాంటి ప్రమాదం పునరావృతం కాకుండా చూసేందుకు ఆయన జాగ్రత్తలు తీసుకునేందుకు చర్యలు చేపట్టారు. ఢిల్లీలోని ఆసుపత్రుల్ని తనిఖీ చేయాలని నగరంలోని ప్రధాన వైద్య అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆరోగ్యమంత్రి చెప్పారు.

అసలు మొత్తంగా డాక్టర్ నవీన్ కిచ్చి ఐదు ఆసుపత్రులను నడిపాడు. వివేక్ వీహార్ బి అండ్ సి బ్లాక్‌లు, పశ్చిమపురి, ఫరీదాబాద్, గురుగ్రామ్‌లోని ఆసుత్రుల్ని నిర్వహించాడని ఢిల్లీ పోలీసు అధికారి తెలిపారు. వివేక్ వీహార్ బి బ్లాక్ చట్టపపరమైన సమస్యలు ఎదురవ్వడంతో అది మూసివేయబడింది. అలాగే ఫరీదాబాద్, గురుగ్రామ్‌లోని ఆసుపత్రుల కోసం పెట్టిన ఖర్చులు లాస్ అవ్వడంతో ఆ ఆసుపత్రులు కూడా మూసివేయబడ్డాయని పోలీసు అధికారి అన్నారు.

2018లోనే న్యూబోర్న్ ఆసుపత్రిని డిజిహెచ్‌ఎస్ నర్సింగ్ హోమ్ సెల్ తనిఖీ నిర్వహించింది. ఢిల్లీ ఆరోగ్య శాఖ కూడా ఈ ఆసుపత్రికి రిజిస్ట్రేషన్ జారీ చేయలేదు. అప్పుడే నవీన్‌కిచ్చిపై ఢిల్లీ నర్సింగ్ హోమ్ సెల్ రిజిస్ట్రేషన్ చట్టం కింద కేసు నమోదు చేసింది. ప్రాణాలకు హాని కలిగించేలా.. అక్రమంగా నిర్వహిస్తున్నందుకుగాను ఈ విషయంపై డిజిహెచ్‌ఎస్ కర్కర్డూమా కోర్టును కూడా ఆశ్రయించించింది. చిన్న స్థలంలో సామర్థ్యానికి మించి ఆసుపత్రిని కట్టడాన్ని డిజిహెచ్‌ఎస్ తిరస్కరించిందని అధికారి తెలిపారు. ఇక 2019లో పశ్చిమపురిలోని ఈ ఆసుపత్రిలో జరిగిన తనిఖీల్లో చట్టవిరుద్ధంగా నడుపుతున్నట్లు గుర్తించారు. 2018–2019లో ఈ రెండు ఆసుపత్రులకు సంబంధించి ఢిల్లీ నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్‌ని రద్దు చేశారు. అయితే నవీన్ కిచ్చి మాత్రం ఈ నర్సింగ్‌హోమ్‌లను కొనసాగిస్తున్నాడని డిజిహెచ్‌ఎస్ నివేదిక పేర్కొంది. అయితే 2020లో పశ్చిమపురికి ఆసుపత్రికి వ్యతిరేకంగా డిజిహెచ్‌ఎస్ తీస్ హజారీ కోర్టును ఆశ్రయించింది. అదే సమయంలో డిజిహెచ్‌ఎస్ కులం కారణంగా తనను టార్గెట్ చేసిందని నవీన్ కిచ్చి షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఈ నివేదిక తెలిపింది. ఫిర్యాదులో పేర్కొన్న అధికారిని ఈ కమిషన్ స్పందన కోరింది. కానీ అతనికి మళ్లీ సమన్లు ఇవ్వలేదు. కేవలం నవీన్‌కిచ్చి ప్రేరేపిత ఫిర్యాదుగానే కోర్టు నిర్ధారించిందని, ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కిచ్చి మళ్లీ కమిషన్‌ను ఆశ్రయించలేదని ఓ అధికారి తెలిపారు.

ఈ కేసుల్లో నవీన్‌కిచ్చికి త్వరలోనే కోర్టు శిక్ష విధిస్తుందని ఆరోగ్యమంత్రి భరద్వాజ్ అన్నారు. అయితే ప్రభుత్వ జోక్యం లేకపోవడం వల్లే ఇలాంటి అక్రమ కార్యకలాపాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని నిపుణులు తెలిపారు. 'ఈ ఘటనకు సంబంధించి.. ప్రజల ప్రాణాలకు సంబంధించి కనుక కచ్చితంగా ఆసుపత్రిని నిందించాల్సిందే. ఆసుపత్రిది తప్పు అయితే.. ఆసుపత్రుల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వానిది బాధ్యత. ఆ నియంత్రణాధికారం లేనందున ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వానికి కూడా సరిసమానంగా తప్పే అవుతుంది. ఆసుపత్రుల్లో కచ్చితంగా తనిఖీలు చేయాలి' అని మెదాంత హాస్పిటల్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రిటికల్ కేర్ అండ్ అనస్తీషియాలజీ ఛైర్మన్ డాక్టర్ యతిన్ మెహతా అన్నారు.

ఇదిలా ఉండగా.. నవజాత శిశువుల సంరక్షణ కోసం కిచ్చి ఎక్కువగా ఆయుర్వేద వైద్యం నేర్చుకునేవారిని నియమించినట్లు పోలీసుల విచారణలో తేలింది. చాలామంది రోగులకు కిచ్చినే స్వయంగా హాజరవుతారని ఓ అధికారి తెలిపారు. 'అతను తన హాస్పిటల్‌కి నెలలు నిండని శిశువులను పంపే ప్రముఖ నర్సింగ్ హోమ్‌లతో కూడా టచ్‌లో ఉంటాడు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందో కిచ్చికి, సింగ్‌లకు తెలుసు. మంటలు చెలరేగినప్పుడు సింగ్ డ్యూటీలో ఉన్నాడు' అని పేరు వెల్లడించని అధికారి తెలిపారు.ఆ ఆసుపత్రిలో ఆ రోజు డ్యూటీలో నర్సులు, అటెండర్లు, వైద్యులు, సహాయకులు మొత్తం 15 మంది సిబ్బంది ఉన్నారు. వారిని గుర్తించి.. ఈ ఘటనకు సంబంధించి ఆరా తీయడంతోపాటు వారిని ప్రశ్నించామని, సిబ్బందికి నిర్దిష్ట విద్యార్హతలు ఉండాలని ఆరోగ్య శాఖ నిబంధనలు చెబుతున్నాయని%% అందుకనుగుణంగా వారి విద్యార్హతలను తనిఖీ చేస్తామని ఓ అధికారి తెలిపారు. అంతేకాదు, ఈ ఆసుపత్రిలోని వైద్యులు అర్హత లేనివారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఇతర కూడా తనిఖీ చేస్తున్నాము. వారిలో చాలామందికి ఆసుపత్రిలో జరిగిన నిబంధనల ఉల్లంఘన గురించి బాగా తెలుసు అని ఆ అధికారు పేర్కొన్నారు.

## ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిషిద్ధం

-మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్





**టీ మీడియా, మే28, మహానంది:** సార్వత్రిక ఎన్నికల లెక్కింపు అనంతరం ఏ రాజకీయ పార్టీల వారు కూడా విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవని, ప్రభుత్వం నిషేధించిందని మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో పోలీస్ సిబ్బందితో ప్రజాశాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎలాంటి పరిమాణాలను ఎదుర్కొంటారో, ఎన్ని రకాల అవస్థలకు గురి అవుతారో మాక్ డీల్ ద్వారా ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయోత్సవ ర్యాలీల పేరుతో రోడ్లపైకి వచ్చి, ప్రజలను రెచ్చగొట్టడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం, ప్రజా స్వేచ్ఛకు ఆటంకాలు కలిగించడం, నిబంధనలు అతిక్రమిస్తే, అమలులో ఉన్న పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్షలు చాలా కఠినంగా ఉంటాయని, నాన్ బెయిలబుల్ కేసులతో పాటు, రౌడీ షీట్లు తెలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు ఎస్సై మల్లికార్జున, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విలేకరికి పరామర్శ



**టీ మీడియా,మే 28, చిన్నంబావి:**మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన తెలుగు సత్తా విలేకరి నాగరాజు ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదానికి గురయ్యాడు. ఈ విషయాన్ని తెలుసుకొని నాజా (నాన్ అక్రెడిటేషన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మురహరి బుద్ధారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. జర్నలిస్టుల అభ్యున్నతికి పాటుపడే నాజా ఆధ్వర్యంలో సాటి విలేకరి నాగరాజు కి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, అదేవిధంగా నాజా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఇలాంటి సందర్భాలలో విలేకరి మిత్రులందరూ ఒకరికొకరు సహాయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వీరితోపాటు ఐ ఎన్ టి యూ సి సభ్యులు సుదర్శన్, సాయిబాబా, లక్మన్, చిన్నంబావి మండల నాజా అధ్యక్షుడు సేవకుల రవి, నాజా సభ్యులు ఆర్. మణి నాయుడు, విష్ణుకుమార్ సాగర్ తదితర విలేకరులు ఉన్నారు.




## హనుమాన్ మాలాదారులకు అన్నదానం

**టీ మీడియా,మే28,గోదావరిఖని ప్రతినిధి:** రామగుండం కార్పొరేషన్ పరిధి 33వ డివిజన్లోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం మాలాదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజల పైన ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని, మొక్కుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల ధార భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి

- మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో :** సురవరం.ప్రతాప్ రెడ్డి వేడుకలు ప్రతాప్ రెడ్డి పార్కు నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి (మే 28, 1896 – ఆగస్టు 25, 1953). పత్రికా సంపాదకుడుగా, పరిశోధకుడుగా, పండితుడుగా, రచయితగా, ప్రేరకుడుగా, క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి. స్థానిక చరిత్రల గురించి, స్థానిక ప్రజల కడగండ్ల గురించి అతను పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ఒక ప్రత్యక్ష సాక్ష్యం. తెలంగాణలో కవులే లేరనే నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన "గోల్కొండ కవుల సంచిక" గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథరూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి ఒక అధ్యాయం. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో వారు నిష్ణాతులు. గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి సంపాదకుడిగా, పత్రికా రచయితగా ప్రసిద్ధి చెందాడు. ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హిందువుల పండుగలు, హైందవ ధర్మవీరులు, గ్రంథాలయోద్యమము వారి ఇతర ముఖ్య రచనలు.

నైజాం నిరంకుశ పాలనలో, తెలుగు వారి అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషిచేశాడు . జీవిత చివరి దశలో రాజకీయాలలో కూడా ప్రవేశించి వనపర్తి శాసనసభ నియోజకవర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడు. తెలుగుజాతికి వారు చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం కూడా స్థానం పొందింది. 1955లోనే ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచనకు గాను "కేంద్ర సాహిత్య అకాడమి" అవార్డు గ్రహీత కావడం మనకు గర్వకారణం. ప్రతాప్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు సమర్పించిన వారిలో గట్టు యాదవ్,బి. లక్ష్మయ్య, కురుమూర్తి యాదవ్, వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్, జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, నందిమల్ల.అశోక్ ఉన్నారు. కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారు.కృష్ణ,నాగన్న యాదవ్,కంచె.రవి,రవిప్రకాష్ రెడ్డి, జాత్యనాయక్, గంధం.పరంజ్యోతి,నాగమోని.నాగమ్మ,మహేశ్వర్ రెడ్డి,స్టార్.రహీమ్, నందిమల్ల.రమేష్,సుర్యవంశం.గిరిసయ్యద్.జామీల్,మహేశ్వర్ రెడ్డి,బలరాం సార్,స్వరాజ్యం సార్,చిట్యాల.రాము, యుగంధర్ రెడ్డి,సురేష్ పునగంటి.ఇమ్రాన్,జాణంపేట.శ్రీను,ఇన్వర్టర్.పాషా, ఆరీఫ్,ప్రేమ్ కుమార్, వజ్రాల.సాయిబాబా,వహీద్, చందాపూర్.కురుమూర్తి,గోపాల్ నాయక్,బాబు నాయక్, లోకాజి,మోహన్ యాదవ్,ప్రేమ్ కుమార్,ఖాదర్నా,ఇంతియాజ్ ఆటో యూనియన్ నాయకులు యాదయ్య,అశోక్,గుర్రం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హల్చల్ చేస్తున్న నెంబర్ ప్లేట్లు

-మా తాలుకా అంటే.. మా తాలుకా







**టీ మీడియా, మే28,పిఠాపురం :**పిఠాపురం ట్రెండింగ్‌లో ఉన్న సెగ్మెంట్.. ప్రచారం ఎంత హెూరాహెూరీగా జరిగిందో.. పోలింగ్ కూడా అంతే ఆసక్తిగా సాగింది.. ఎన్నికల ఫలితాల ముందు అదికాస్త పీక్స్‌కు చేరుకుంది. ఇప్పుడు పిఠాపురం నియోజకవర్గంలో ఎవరికివాళ్లు.. మా తాలుకా అంటే.. మా తాలుకా అని.. బోర్డులు తగిలించుకొని తిరుగుతున్నారు. వాహనాలకు నెంబర్ పేట్లకు బదులు.. మా పిఠాపురం ఎమ్మెల్యే ఫలానా అని.. రేడియంతో స్టిక్కరింగ్ చేయిస్తున్నారు. ఇలా తిరుగుతున్న వాహనాల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పిఠాపురంలో ఆధిపత్యపోరు ఓ రేంజ్ లో నడుస్తుంది.. పవన్ అనుచరులు మొదలు పెట్టిన మైండ్ గేమ్‌కి వైసీపీ ధీటుగా కౌంటర్ ఇస్తోంది. మేమేం తక్కువ అంటూ సేం క్యాప్షన్ని.. వైసీపీ కి అప్లై చేసి రాసేస్తున్నారు. కొందరైతే ఇంకో అడుగు ముందుకేసి వంగా గీతకు పదవి కూడా ఇచ్చేశారు. వంగా గీత డిప్యూటీ సీఎం అంటూ కార్ల వెనుక రాయించుకుంటున్నారు. టూవీలర్‌ల నెంబర్ ప్లేట్లను గీత పేరుతో నింపేస్తున్నారు. పిఠాపురంలో ఇరుపార్టీల మధ్య ఆధిపత్య పోరు ముందు నుంచి ఉంది. అభ్యర్థి ప్రకటన నుంచి ఎన్నికలు జరిగే వరకూ పిఠాపురం సెగ్మెంట్‌పై హాట్ హాట్‌గా డిబెట్లు సాగాయి. వాడివేడిగా వాదనలు నడిచాయి.. ఊహాగానాలు ఊపిరి సలపకుండా చేశాయి.. ఎవరికి వారుగా ధీమాగా ఉన్నారు. కొందరు మెజారిటీ ఎంత వస్తుందోకూడా.. నెంబర్లతో సహా చెబుతున్నారు. ఇప్పుడు ఏకంగా ఫలానా ఎమ్మెల్యే మా తాలుకా అని స్టిక్కర్లు అంటించుకొని తిరుగుతున్నారు. బైకులు, కార్లు, ఆటోలు ఇలా పిఠాపురంలో ఎక్కడ చూసినా రేడియం రేలారే రేలారే పడుతున్నాయి. ఫైనల్ గా ఎవరో ఒకరు ఎమ్మెల్యే అవుతారు. ఏం తేలకముందే.. ఏంటీ స్టిక్కర్ల వార్ అని పొలిటికల్ సర్కిల్‌లో చర్చ జరుగుతోంది. ఈ పోటీ ఆరోగ్యకరంగా ఉంటే ఎవరికీ ఇబ్బంది లేదు. ఎవరికి వారు పర్సనల్‌గా తీసుకుంటేనే పిఠాపురం పహిల్వాన్‌లకు మధ్య ఫైలింగ్ ఎక్కడికో పోతుందంటున్నారు.



## కృష్ణా నదిలో సాగునీటి వాటాకై బ్యారేజీలు నిర్మాణం చేయండి

-ఎండి ఇక్బాల్ పాషా

**టీ మీడియా,మే 28,చిన్నంబావి:** కృష్ణా నదిలో దక్షిణ తెలంగాణకు సాగునీటి వరప్రదాయిని జోగులాంబ బ్యారేజ్ అని ఈ ప్రాజెక్టు నిర్మాణంతో దక్షిణ తెలంగాణలో ఉమ్మడి మహబుబూనగర్ ,ఉమ్మడి రంగారెడ్డి ,నల్లగొండ జిల్లాలకు సాగు,తాగునీటిలో న్యాయం జరుగుతుందని పాలమూరు అధ్యయన వేదిక గద్వాల జిల్లా కన్వీనర్ ఎండి ఇక్బాల్ బాషా అన్నారు. మంగళవారం చిన్నంబావి మండలంలో జోగులాంబ బ్యారేజ్ సాధన సమితి నాయకులతో సమావేశమై ఆయన మాట్లాడుతూ దక్షిణ తెలంగాణలో ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయిన మహబూబ్నగర్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బడ్జెట్ కేటాయించి, కృష్ణా నదిలో సాగునీటి వాటా కోసం నూతన ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా కాళేశ్వరం మాదిరిగా బ్యారేజీల నిర్మాణం చేపట్టి జిల్లా రైతులకు కరువు తొలగించి సశ్యాశామలం చేయాలని ఆయన అన్నారు.జోగులాంబ బ్యారేజి నిర్మాణం చేపట్టి తిరుగు జలాలను, వరద జలాలను సుమారు 100 టీఎంసీలు వాడుకునే అవకాశం ఉంటుందని, అలాగే బ్యారేజీ నిర్మాణం అనంతరం తిరుగు జలాలను కాళేశ్వరం మాదిరిగా జూరాల ప్రాజెక్టు లోకి ఎత్తి పోయవచ్చు అని అలాగే ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకుంటున్న పాలమూరు రంగారెడ్డి మరియు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పరిధిలోని ఆయకట్టుకు సైతం ఈ బ్యారేజి నుండి సాగునీరు తిసుకోవచ్చని వారు అన్నారు. వెల్టూరు– గుందిమళ్ళ పేరుతో గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేయగా గత బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జోగులాంబ బ్యారేజ్ పేరుతో నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత కల్పించి వెనుకబడిన పాలమూరు జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరిచి శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాలలో అనుమతులు మరియు బడ్జెట్ కేటాయింపు చేయాలనీ వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బ్యారేజ్ సాధన సమితి నాయకులు మాదాసి కురువ పెద్ద మల్లయ్య, మధుగం కాశన్న యాదవ్, పెరుమాళ్ళ శ్రీనివాస్, జోగు రామచంద్ర సాగర్, సాయిబాబు,పెరుమాళ్ళ తిరుపతయ్య, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు చేయించిన కార్పొరేటర్



**టీ మీడియా, మే28, గోదావరిఖని ప్రతినిధి:** రామగుండం కార్పొరేషన్ పరిధి 47వ డివిజన్లో కార్పొరేటర్ మేకల సదానందం ఆధ్వర్యంలో మంగళవారం పలు కాలనీలో జెట్టి మిషన్ ఉపయోగించి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం పూర్తిగా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని డివిజన్లోని పలు కాలనీలో అండర్ గ్రౌండ్ సిస్టం ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగవద్దని శుభ్రం చేయించడం జరిగిందన్నారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సూచన మేరకు నగర మేయర్, కమిషనర్ సహకారంతో డివిజన్లో పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి డివిజన్ సూపర్వైజర్ ఆడెపు శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చేగుంట రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
T MEDIA
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను
టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం )కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.
తమ వివరాలు :
పేరు :.....................................
ప్రస్తుత నివాసం :....................చదువు :....................
సెల్ నెంబర్ :.....................................